విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి నెం. 5
మంగళవారం 8, ఏప్రిల్, 2025

జనసేనానికి ఘన స్వాగతం పలికిన పంచకర్ల..

విశాలాంధ్ర-పెందుర్తి: అడవి తల్లి బాట కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం అల్లూరు జిల్లాకు వెళ్లిన జనసేన పార్టీ అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పెందుర్తి కూడలిలో ఎన్డీఏ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. విశాఖ విమానాశ్రయం నుండి పెందుర్తి వచ్చిన పవన్ కళ్యాణ్ కు జనసేన విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షుడు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, సేనాపతి శంకర్రావు, బల్ల శ్రీనివాసరావు, వేగి పరమేశ్వర రావు,అయితే సింహాచలం నాయుడు, వేగి దివాకర్, గొర్లె అప్పారావు, ఆర్ఎస్ నాయుడు, దాడి భోగ స్వామి నాయుడు, రెడ్డి నారాయణరావు, కరకదేముడు, పిన్నింటి పార్వతి, గల్లా శ్రీనివాసరావు, రాపర్తి కిషోర్, జనార్దన్ శ్రీకాంత్, కంచిపాటి మధు, కొరుపోలు రామనాయుడు తదితర వందలాదిమంది జనసైనికులు కార్యకర్తలు టిడిపి, బిజెపి నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. జంక్షన్లో భారీ గజమాలతో సత్కరించేందుకు జెసిబితో ఏర్పాటు చేశారు. అయితే సమయాభావం, ట్రాఫిక్ సమస్యల కారణంగా పవన్ కళ్యాణ్ కారులో నుండే శ్రేణులకు అభివాదం చేస్తూ ముందుకు సాగిపోయారు. మరోవైపు పవన్ కళ్యాణ్ రాక కోసం జనసేన నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. వేపగుంట నుండి సరిపల్లి వరకు అడుగడుగునా భారీ కటౌట్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పవన్ కళ్యాణ్ ను చూసేందుకు సామాన్య ప్రజలు సైతం భారీ ఎత్తున తరలి రావడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఉద్యోగులు విద్యార్థులు వ్యాపారస్తులు పనుల మీద వెళ్లే సమయం కావడంతో వారంతా తీవ్ర ఇబ్బంది పడ్డారు.

రథం ట్రైల్ రన్ సక్సెస్

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామి వారి నేడు వార్షిక తిరు కల్యాణం సందర్భంగా రథోత్సవం ట్రైల్ రన్ ను సోమవారం నిర్వహించారు. నేడు జరుగనున్న రథోత్సవం కు సోమవారం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు సమక్షంలో ముందుగా రథ సారధి కదిరి లక్ష్మణరావు, పిదప ఇంచార్జ్ ఈఓ కె సుబ్బారావు దంపతులు ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయి కొట్టి రథంను కదిలించి మాడవీధుల్లో ట్రయల్ రన్ ను ఈఈ శ్రీనివాసరాజు పర్యవేక్షణలో నిర్వహించిన పిదప రథంను రాజగోపురం ఎదురుగా ఉంచారు.

డాక్టర్ మాల్యద ను అభినందించిన ఎంపీ శ్రీభరత్

విశాలాంధ్ర-మధురవాడ : ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ సభ్యురాలు డాక్టర్ మాల్యద ను గీతం అధ్యక్షుడు, విశాఖ ఎమ్.పి.ఎమ్.శ్రీభరత్ సోమవారం అభినందించారు. గీతం విశ్వవిద్యాలయం ద్వారా భారతీ కళారూపాలపై యువతలో మరింత అవగాహన పెంచాలని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలన్న ఆకాంక్షను శ్రీభరత్ వ్యక్తం చేశారు. కూచిపూడి నృత్యకళా కారిణి కూడా ఐన డాక్టర్ మాల్యద శాస్త్రీయ నృత్య రీతులపై పరిశోధనలకు అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ ను అందుకున్నారు, అలాగే రేవా విశ్వవిద్యాలయం నుంచిభారతీయ సంస్కృతి పై ముఖ్యంగా పురాణాలు, దేవాలయ శిలాశాసనాలు మరియు క్లాసికల్ గ్రంథాల ఆధారితంగా జరిపిన పరిశోధనలకు డాక్టరేట్ అందుకున్నారు.

అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత

కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 447 విజ్ఞప్తులు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్' లో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే ఓపెన్ చేసి, అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, న్యాయమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు.

సమీక్ష సమావేశం... ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందు గా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడం లో అధికారుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు కనీసం గంటపాటు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 447 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 235 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 28, జీవీఎంసీ సంబంధించి 107 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 77 వినతులు వచ్చాయి.

ప్రేమ ఉన్మాది దాడిలో చికిత్స పొందుతున్న యువతని పరామర్శించిన వైసీపీ నేతలు...

విశాలాంధ్ర-పీఎం పాలెం: మధురవాడ 5వ వార్డులో ప్రేమ ఉన్మాది కేసులో దీపిక అనే యువత ప్రాణాపాయ స్థితిలో ఉండడం బాధాకరమని, సోమవారం విశాఖపట్నం మెడి కవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దీపికను విజయనగరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్, ఆ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) అరకు వైసీపీ ఎంపీ, ఎమ్మెల్సీలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని, మా తరఫున అన్ని విధాల బాధితురాలును ఆదుకుంటామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని , ఇటీవల విజయనగరం, మధురవాడ ఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. ఏపీలో శాంతిభద్రతలు లోపించాయని, దిశ యాప్ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. మహిళా పోలీస్ స్టేషన్లో వర్క్ చేయడం లేదనీ, మధురవాడ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితురాలని పరామర్శించిన బాధితురాలు కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో అరకు పార్లమెంటు సభ్యురాలు తనుజారాణి. శాసనమండలి సభ్యులు సభ్యురాలు శ్రీమతి వరద కళ్యాణి, పేడాడ రమణకుమారి, భీమిలి నియోజకవర్గం వైసీపీ నేతలు పోతిన హనుమంతరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అత్తమామ నుండి నన్ను నా పిల్లల్ని రక్షించండి

పవన్ కళ్యాణ్ కు మొరపెట్టుకున్న ఎస్ఆర్ పురం మహిళ

విశాలాంధ్ర-పెందుర్తి: అత్త మామ నుండి తనకు, తన ఇద్దరు పిల్లలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని పెందుర్తి మండలం ఎస్ఆర్ పురంలో నివాసం ఉంటున్న రెడ్ల దిన శ్రావణి అనే మహిళ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు విజ్ఞప్తి చేశారు. అల్లూరి జిల్లాలో అడవితల్లి బాట కార్యక్రమంలో పాల్గొనేందుకు పెందుర్తి మీదుగా వెళ్లిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి తన గోడు వినిపించుకునేందుకు, పిల్లలు 8 ఏళ్ల హర్షిత్, ఐదేళ్ల శ్రీ అభి, బంధువులు శారద రామలక్ష్మి బాల చెన్నయ్య కేశవ కావ్య తదితరులతో కలిసి సోమవారం ఉదయం శ్రావణి పెందుర్తి వచ్చారు. అయితే పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు ఆమెకు అవకాశం దక్కలేదు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ 2016లో నెల్లూరు జిల్లా పామూరుపల్లికి చెందిన హరిబాబుతో తనకు వివాహమైందని 2023లో రోడ్డు ప్రమాదంలో తన భర్త మరణించారని వెల్లడించారు. ఆ తర్వాత అత్తమామలు నాగయ్య, నాగలక్ష్మి తనను పిల్లలతో కలిసి బయటికి గెంటేసారని ఆస్తిలో వాటా ఇవ్వలేదని తెలిపారు. అంతే కాక రెండుసార్లు తనపై హత్యాయత్నం చేశారని ఆమె వెల్లడించారు. దీంతో దిక్కు లేక ఎస్ఆర్ పురంలో పుట్టింటికి వచ్చి బతుకుతున్నట్లు తెలిపారు. తన కష్టాలను ఇప్పటికే పోలీసులకు అధికారులకు ఫిర్యాదుచేసిన ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి తనకు తన బిడ్డలకు న్యాయం చేయాలని అభ్యర్థించారు.

మోదీ పాలనతో దేశం కుదేలు : సీపీఐ



విశాలాంధ్ర-పెదగంట్యాడ: నరేంద్ర మోదీ ప్రధానిగా అధికారం చేపట్టిన ఈ పదేళ్లలో దేశం కుదేలయ్యిందని సిపిఐ విమర్శించింది. పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ లో సోమ వారం సిపిఐ గాజువాక నియోజక వర్గ సమితి కరపత్రాలను ఆవిష్కరించింది . అనంతరం సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రం లో మోది ప్రధానిగా అధికారం చేపట్టిన నాటి నుండి దేశం అన్ని రంగాల్లో వెనుక బాటు పట్టిందని విమర్శించారు . నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటా యని , పెట్రోల్ ,డీజిల్ , వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని అన్నారు . విప్లవ వీరులు భగత్ సింగ్ , రాజగురు , సుఖ దేవ్ ల వర్ధంతి మార్చి23 నుండి భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ .అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశ వ్యాప్తంగా సిపిఐ వివిధ రూపాల్లో ప్రచార ఆందోళనలకు శ్రీకారం చుట్టింది అని అన్నారు . ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు జి. ఆనంద్ , కె. అచ్యుత రావు , పి. దుర్గా రావు, అప్పారీ విష్ణు మూర్తి, కె. పొతయ్య, కె. వనజాక్షి , పిల్లా పద్మ పాల్గొన్నారు.

వేసవిలో మూగజీవాలకు దాహార్తిని తీర్చండి

జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- విశాఖ పట్నం : వేసవికాలంలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ పరిధిలోని గురుద్వార జంక్షన్ నుండి వచ్చిన యానిమల్ వెల్ఫేర్ యాక్టివిటీ అనే జంతు ప్రేమికులకు జీవీఎంసీ తరఫున ఐడి కార్డులను జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ తో కలిసి అందించారు.=ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నగరంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే మనపై ఆధారపడే జీవించే మూగ జీవాలైన పశువులు, కుక్కలు, పక్షులు మొదలైన వాటికి దాహార్తిని తీర్చేందుకు జీవీఎంసీ కృషి చేస్తుందని, అందుకు పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీతమ్మధార గురుద్వార జంక్షన్ నుండి యానిమల్ వెల్ఫేర్ యాక్టివిటీ అనే జంతు ప్రేమికులు ముందుకు వచ్చారని వారికి జీవీఎంసీ ఐడి కార్డులను జీవీఎంసీ అందించిందని తెలిపారు. వారు నగరంలో నిర్దేశించిన 300 చోట్ల జంతువులకు పక్షులకు, కుక్కలకు నీటి తొట్లతో పాటు ఆహారాన్ని స్వచ్ఛందంగా అందిస్తారని, నగర ప్రజల నుండి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్దేశించిన ప్రాంతాలలో వారు ఆహారాన్ని, నీరు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎస్.కిషోర్, జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యులు శరగడం రాజశేఖర్ కార్పొరేటర్ రాపర్తి కన్నారావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, యానిమల్ వెల్ఫేర్ యాక్టివిటీ ప్రతినిధి హరిత తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పర్యటనలో ట్రాఫిక్ సమస్యలు

పరీక్షలకు హాజరు కాలేకపోయిన జేఈఈ విద్యార్థులు

విశాలాంధ్ర-పెందుర్తి: జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో ట్రాఫిక్ లో చిక్కుకుపోయిన జేఈఈ మెయిన్స్ విద్యార్థులు సకాలంలో ఆన్లైన్ పరీక్ష కేంద్రానికి చేరుకోలేక పరీక్షకు హాజరు కాలేకపోయారు. దీంతో తమకు ఏడాది విద్యా సంవత్సరం పాడైపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ 97వ వార్డు చిన్న ముసిడివాడ వద్ద గల అయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రంలో సోమవారం ఉదయం జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించారు. ఈ కేంద్రానికి నగరం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా వందలాదిమంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉదయం తొమ్మిది గంటలకు పరీక్ష ప్రారంభం కావలసి ఉండగా ఎనిమిదిన్నర గంటలకంటే ముందు హాజరైన విద్యార్థులను మాత్రమే పరీక్షకు నిర్వాహకులు అనుమతించారు. అయితే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 23 మంది విద్యార్థులు కేవలం రెండు నిమిషాలు ఆలస్యంగా 8.32 నిమిషాలకు పరీక్ష కేంద్రానికి చేరుకున్నప్పటికీ వారిని నిర్వాహకులు లోపలికి అనుమతించలేదు. దీంతో వారంతా ఆందోళన చేపట్టి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షల కోసం ముందుగానే బయలుదేరినప్పటికీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ట్రాఫిక్ లో చిక్కుకుపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సమస్యలకు మమ్మల్ని బలి చేయడం దారుణమని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ స్పందించి మంగళవారం జరగాల్సిన పరీక్షకు తమను అనుమతించాలని విద్యార్థులు ప్రాధేయపడ్డారు. ప్రభుత్వం స్పందించకపోతే తమకు ఏడాది విద్యా సంవత్సరం పాడైపోతుందని అది తమ భవిష్యత్తుకు ఇబ్బంది కలుగుతుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోయారు. కాగా రోజు వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిలో ముఖ్యమైన పరీక్షలు నిర్వహించడం సరికాదని ట్రాఫిక్ సమస్యలు లేని ప్రదేశంలో ఇలాంటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ సమస్యలు కారణంగా అనేక మంది విద్యార్థులు ముఖ్యమైన పరీక్షలు రాయలేకపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని వారు వివరించారు.

మరణ ధ్రువీకరణ పత్రానికి 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఉద్యోగులు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: జీవీఎంసీలో ప్రతి పనికి లంచమే రాజ్య మేలుతుంది. చివరికి మరణ ధ్రువీకరణ పత్రాలు జన ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వాలంటే వేలాది రూపాయలు చెల్లించాల్సిందే. జోనల్ కార్యాలయాల్లో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఇంజనీరింగ్, ప్రజా ఆరోగ్య విభాగం, టౌన్ ప్లానింగ్ ఇలా ఏ విభాగంలో చూసిన ముడుపుల మత్తులోనే సిబ్బంది తో సహా అధికారులు ఉన్నారు. తాజాగా సోమవారం సాయంత్రం జ్ఞానాపురం జీవీఎంసీ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగాయి. 20వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు డేటా ఎంట్రీ ఆపరేటర్ చంద్రశేఖర్ , అవుట్ సోర్సింగ్ సూపర్వైజర్ వెంకటరమణ చిక్కారు. మరణ ధ్రువీకరణ పత్రానికి 50 వేలు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు. 20వేలు ఒప్పందం కుదుర్చుకొని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ డి.ఎస్.పి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన మర్రిపాలెం రైల్వే ట్రాక్ వద్ద ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ మండల శ్రీనివాస్ ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన మరణ ధ్రువీకరణ పత్రం కోసం ఆయన భార్య పిల్లలు జోనల్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ చంద్రశేఖర్ ను, సూపర్వైజర్ వెంకటరమణ ను సంప్రదించగా ఈ డెత్ సర్టిఫికెట్ కోసం 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా అంత ఇచ్చుకోలేమని 20 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మృతుడి కుమారుడు భాను ప్రకాష్ తమకు శనివారం ఫిర్యాదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అనంతరం జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో ఏసీబీ బృందం విస్తృత సోదాలు నిర్వహించారు.

జేఈఈ విద్యార్థులకు పవన్ కళ్యాణ్ న్యాయం చేయాలి

ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విశాఖ : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుని జేఈఈ మెయిన్స్ పరీక్షకు దూరమైన 30 మంది విద్యార్థులకు మళ్ళీ అవకాశం కల్పించే విధంగా పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పెందుర్తి రోడ్డు మార్గంలో ఏజెన్సీ పర్యటనకు వెళ్ళే సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందన్నారు. దీంతో అయాన్ డిజిటల్స్ పరీక్షా కేంద్రానికి 30 మంది జేఈఈ మెయిన్స్ రాసే విద్యార్థులు సమయానికి చేరుకోలేకపోయారన్నారు. ఉదయం 8.30 కి చేరుకోవాల్సి ఉండగా 8.32 కి చేరుకోవడంతో 2 నిమిషాలు ఆలస్యం కారణంగా పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించలేదని తెలిపారు. ఆ రోడ్డు మార్గంలో ఉన్న అయాన్ డిజిటల్స్ పరీక్షా కేంద్రంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరీక్షలు నిర్వహిస్తారని తెలిసి కూడా పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడడంలో ప్రభుత్వ అధికారులు, పోలీసులు విఫలమయ్యారని తెలిపారు. దీని వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యాయన్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందించి విద్యార్థులకు మరొక అవకాశం కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసారు.

వీఎంఆర్డీఏ స్థలాల కబ్జాల్లో ఉద్యోగుల పాత్రపై విచారణ జరిపించండి : పైడిరాజు

విశాలాంధ్ర-విశాఖ : వీఎంఆర్డీఏ స్థలాలు అక్రమార్కులవరం కావడం వెనుక సంస్థ ఉద్యోగుల సహకారం ఉందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకుని విలువైన ప్రజల ఆస్తులను కాపాడాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ కి సోమవారం ఆయన వినతిపత్రం అందజేశారు. మిధిలాపురి వుడా కాలనీలో వీఎంఆర్డీఏకి చెందిన 800 గజాలు, 1400 గజాల ఖాళీ స్థలాలను ఆక్రమణకు గురైనట్లు మీడియాలో వార్తలు వెలువడ్డాయన్నారు. వీఎంఆర్డీఏ స్థలాల్లో పెట్టిన హెచ్చరిక బోర్డులను మాయం చేసి అమ్మకాలు చెయ్యడం వెనుక సంస్థ ఉద్యోగుల సహాయ సహకారాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోందన్నారు. ఎంవీపీ కాలనీలో 300 గజాలు, గాజువాక, కూర్మన్నపాలెం, మర్రిపాలెం, దువ్వాడ, మధురవాడ ప్రాంతాల్లో అనేక విలువైన సంస్థ ఆస్తులు కబ్జాలకు గురవుతున్నాయని వస్తున్న వార్తలపై కూడా విచారణ జరిపించాలని కోరారు. విభాగాధిపతులతో కమిటీ : చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్ వీఎంఆర్డీఏ స్థలాలను సంస్థకు చెందిన ఉద్యోగులే తప్పుడు పత్రాలు సృష్టించి వాటిని అమ్మే ప్రయత్నం చేస్తున్నారని వచ్చిన ఆరోపణలపై విభాగాధిపతులతో కమిటీ వేస్తున్నామని చైర్ పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఉద్యోగుల ప్రమేయం ఉందని తేలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మండలంలో భీమిలి ఆర్డిఓ సుడిగాలి పర్యటన

రీ సర్వే వేగవంతం చేయండి

సమావేశంలో ఆర్డీవో సంగీత్ మాధూర్

విశాలాంధ్ర -ఆనందపురం: ఆనందపురం మండలంలో భీమిలి ఆర్డిఓ. సంగీత్ మధుర్ తర్లువాడ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 1 లో ఏపీఐఐసీకి కేటాయించిన భూములను సోమవారం నాడు సందర్శించి అక్కడ చెట్లు ఉన్నాయా, రైతులు ఎవరైనా ఉన్నారా వివరాలు స్థానిక తాసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. సుమారు 250 ఎకరాలు ఏపీఐఐసీకి ఇక్కడ కేటాయించడానికి ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రీ సర్వేపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సర్వే ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు.ఆర్డీవో తో పాటు తాసిల్దార్ శ్యాం ప్రసాద్, వీఆర్వో అప్పల నరసమ్మ, విలేజ్ సర్వే ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమక్కు పురవిధుల్లో ఘటలా ఊరేగింపు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: శ్రీ పెంటమాంబ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా నెల్లిమక్కు గ్రామ పంచాయతి పురవిధుల్లో అమ్మవారి ఘటాలు సాయంత్రం వేళల్లో నిర్వాసిత కాలనీ లో ఊరేగింపు జరిపి భక్తులకు అమ్మవారి అనుగ్రహన్ని కల్పిస్తున్నారు. ఉగాది మొదలుకొని అమ్మవారి అనుపు మహోత్సవం వరకు ఘటాలు ఊరేగింపు జరుగుతుందని సోమవారం కుంచుమాంబ అమ్మవారి ఘటాలు తొలి పూజ ప్రారంబం అవుతుందని మంగళవారం వారం నుండి జోడు ఘటాలు పురవిధుల్లో ఊరేగింపు ఉంటుందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి రమణారెడ్డి, గోందేశీ అప్పలరెడ్డి, అమ్మవారి ఘటలా ఊరేగింపును పర్యవేక్షణ చేస్తారు.

గ్రీవెన్స్ కు 5 అర్జీలు

విశాలాంధ్ర-భీమిలి: జోన్-1 , జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంతు 05 అర్జీలు వచ్చినవి. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి: 03, ఇంజనీరింగ్ విభాగానికి - 01 యు సి డి విభాగానికి -01 తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగింది.

IN THE HONOURABLE COURT OF XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM

Between

Sri Nagothi Naga Raju @ Naga Rao. Rep. by his GPA Holder Sanjay Parasramka ....Plaintiff

And

Mis. Manav Seva Foundation Trust, rep by its Settior and Founder Smt. Neha Das & others ...Defendants

NOTICE

In the above suit le., O.S.477/2016 in 1.A.315/2023 the Honourable court ordered publication in Visalandhra Local daily news paper for appearance of the below mentioned defendants before the Honourable court on **28-04-2025 at 10.30 A.M.** either personally or their counsels failing which the matter will be treated as exparte The defendants are as follows:

39. Sri. Gudivada Nickoles, S/o Late G Babu Rao, Hindu, aged about 58 years, r/at D.No. 9-16-21, Main Road, CBM Compound, Visakhapatnam - 530003.

41. Smt. Pachipala Ramanamma, W/o Late Suryanarayana, Hindu, aged about 58 years, r/at D.No. 5-309, SIG Nagar, Old Dairy farm, Visakhapatnam - 530040

53. Smt. Kanchubariki Sanyasamma, Dio Late K Peda Sanyasi, Hindu, aged about 40 years, r/at D. No. 9-16-21, CBM Compound, P&T Colony, Visakhapatnam-530003.

56. Pandiripalli Leela Prasad, Slo. Syamala Rao, Hindu, aged about 52 years, r/at D.No.9-7-35/3, Sivajipalem, Visakhapatnam-17.

Respondents/Defendants

Visakhapatnam,
Date: 07-04-2025

R. Parameswara Rao
Advocate
Ph: 9985613003

అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర-గాజువాక: స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఈ కార్యక్రమానికి సారధ్యం వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ జె భారతి, ఆర్ ఎం ఓ డాక్టర్ పి ఉషా, 85వ వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్, విశాఖ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు డొక్కా రమేష్ లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు 75వ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు. ఇల్లపు ప్రసాదు మాట్లాడుతూ ఈ ఆస్పత్రి 100 పడకలో అభివృద్ధికి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గతంలో ఎమ్మెల్యేగా చేసినప్పుడు రూ 16 కోట్ల 50 లక్షల రూపాయలను నిధులు విడుదలకు కృషి చేశారన్నారు. మరలా ఇప్పుడు ఆయనే టైం లోనే 100 పడకల ఆసుపత్రిక ప్రారంభం అవునని త్వరలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నామినేటెడ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ జె భారతి ప్రసంగిస్తూ పేషెంట్స్ కి న్యాయమైన వైద్యం చేయడంలో స్థానిక డాక్టర్లు సిస్టర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ కృషి చేస్తున్నారని తెలిపారు. 85 వార్డు టిడిపి ఇన్చార్జ్ గంతకోరు అప్పారావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పిఉష విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు 85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బందారు చందు రమేష్ అగనంపూడి మండలం బిజెపి ఇన్చార్జ్ కోసూరి తాతారావు బిజెపి నాయకులు యు రవికుమార్ బంధమ కనకారావు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి



విశాలాంధ్ర -మల్కాపురం: ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని యువత ఆచరించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రముఖ నర్సింగ్ అధ్యాపకురాలు మరియు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి ఎన్.నదియా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల లో లిప్రపంచ ఆరోగ్య దినోత్సవంలి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ ప్రపంచ ప్రజలందరి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, వ్యాధులను నిర్మూలించడానికి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి ఆరోగ్య అవగాహన ఎంతో అవసరం అని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్న వయసు నుండి ఆరోగ్యవంతమైన అలవాట్లను ఏర్పరచుకున్నప్పుడే భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాలపై ఎ.ఆదిలక్ష్మి, యోగాపై ఎ.సంధ్యారాణి, వ్యక్తిగత పరిశుభ్రతపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, పరిశుభ్ర వాతావరణం పై వి. అంజలి దేవి, రక్తహీనత పై శ్రీమతి సుధ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ధనలక్ష్మి, సలోమి, రాజకుమారి, శిరీష మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కాన్లీన్ అభినందించారు

తగరపువలసలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర-తగరపువలస : స్థానిక జి.వి.యం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్టనందు ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర సంబంధిత సంస్థల సహకారంతో ప్రపంచ ఆరోగ్య అవగాహన దినోత్సవంగా 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించిందని 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించిందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన ఎనిమిది అధికారిక ప్రపంచ ఆరోగ్య ప్రచారాలలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం, ప్రపంచ రోగనిరోధక వారోత్సవం, ప్రపంచ మలేరియా దినోత్సవం, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం, ప్రపంచ రక్తదాత దినోత్సవం, ప్రపంచ హెపటైటిస్ దినోత్సవంతో పాటు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని కూడా చేర్చారని రెడ్డిపల్లి అప్పలరాజు విద్యార్థులకు తెలియజేశారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యం మనిషికి గొప్ప వరమని అనారోగ్యంతో బాధపడుతున్న వారికే దాని విలువ తెలుస్తుందని నినదించారు.

జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 88 వినతులు

అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్)కు 88 వినతులు వచ్చాయని అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో అదనపు కమీషనరు ఆర్.సోమన్నారాయణ తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 88 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 03, 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 16, 4వ జోన్ కు 05, 5వ జోన్ కు 17, 6వ జోనుకు 08, 8వ జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 16 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఒ% అకౌంట్సు విభాగమునకు 05, రెవెన్యూ విభాగమునకు 07, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 46, ఇంజినీరింగు విభాగమునకు 23, మొక్కల విభాగమునకు 01, యు.సి.డి విభాగానికి 03 కలిపి మొత్తంగా 88 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, డిపిఓ ఎం.వీ.డి ఫణి రామ్, పిఓ డి.లక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్లు కేవిఎస్ రవి, సంపత్ కుమార్, కృష్ణారావు, గోవిందరావు, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఆర్ఎఫ్ఓ హనుమంతరావు, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలికల అక్షరరాస్యత శాతాన్ని పెంచేందుకే కేజిబివి పాఠశాలలు ఏర్పాటు

విశాలాంధ్ర-భీమిలి : గ్రామీణ ప్రాంతాల్లో. సహృదేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాలను స్థాపించారని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. భీమిలి కేజీబివి పాఠశాలలో 6వ తరగతికి మరియు ఇంటర్మీడియట్ కి విద్యార్థినుల నుండి దరఖాస్తు చేయుటకు సమగ్ర శిక్ష అభియాన్ నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. అదేవిదంగా 7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు కూడా దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించి ఉన్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే బాలికల కొరకు ప్రత్యేకంగా బడి ఈడు ఉన్న బాలికలకు, మధ్యలో బడి మానేసిన బాలికలకు, నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలకు, వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారికి, సమాజంలో బాలికల అక్షరరాస్యత శాతాన్ని పెంచాలనే దృక్పధంతో కేజీబివి పాఠశాలలను అమలులో తెచ్చారని అన్నారు. మార్చి 22 నుండి దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఇస్తూ ఏప్రిల్ నెల 11వ తారీకు వరకు గడువు ఉందని అన్నారు. విశాఖపట్నం జిల్లాలో భీమిలి, ఆనందపురం, పద్మనాభంలో కేజీబివి పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, ఉచిత విద్య, వసతి సౌకర్యం, విషయ విజ్ఞానం అందించే పుస్తకాలు, గ్రంథాలయం, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు అనువైన సైన్స్ లేబలేటరీ ఈ పాఠశాల ప్రత్యేకత. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో జరిగిన క్రీడల్లో విద్యార్థినులు రానించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్ లు సాధించడం వంటివి మరో ప్రత్యేకత. పదవతరగతిలో శతశాతం ఉత్తీర్ణత, ట్రిపుల్ ఐటి లో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భీమిలి కేజీబివి పాఠశాలను సందర్శించి పూర్తిస్తాయి సంతృప్తి వ్యక్తం చేసారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులుగా మీరు శ్రీకారం చుట్టాలని కోరుకుంటున్నాను. పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఎక్కడ మిస్ కాకుండా చూడటం మా బాధ్యత అన్నారు.

బీసీ కార్పొరేషన్ అధికారుల సమక్షంలో లబ్దిదారులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-భీమిలి : 2024-25 ఆర్ధిక సంవత్సరమునకు సంబంధించి బి.సి, కాపు, బ్రాహ్మణ్, క్షత్రియ, రెడ్డి, వైశ్య, ఈ.బి.సి కార్పోరేషన్ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పధకాల క్రింద వివిధ రకముల యూనిట్లను బ్యాంకు ఋణములు మరియు సబ్సిడీ ద్వారా మంజూరు చేయు నిమిత్తము జోన్-1, భీమిలీ పరిధిలో గల 1,2,3, మరియు 4 వార్డుల నుండి 1525 మంది లబ్దిదారులు ఆన్లైన్ ద్వారా చేసుకున్న ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయు నిమిత్తం తేది.08.04.2025 అనగా మంగళవారం ఉదయం 9.00 గం.. నుండి భీమిలీ తోటవీధి కళ్యాణమండపము నందు సంబంధిత బ్యాంకు మేనేజర్స్, జోనల్ కమీషనర్ మరియు బి.సి కార్పోరేషన్ అధికారుల సమక్షంలో లబ్దిదారులకు ఇంటర్వ్యూలు జరుపబడును. కావున స్వయం ఉపాధి క్రింద ఋణములు కొరకు ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులు 3 సెట్స్ ధరఖాస్తులు అనగా (ఆన్ లైన్ లో పెట్టుకున్న ధరఖాస్తు) మరియు ఆధార్ కార్డు జెరాక్స్, రేషన్ కార్డు జెరాక్స్, కుల ధృవీకరణ పత్రం జెరాక్స్, ఆధాయ ధృవ పత్రం జెరాక్స్, వాహనాలు గురించి పెట్టుకున్న వారు డ్రైవింగ్ లైసెన్స్ జెరాక్స్ మరియు ఒరిజినల్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవపత్రం, ఆధాయ ధృవ పత్రం, డ్రైవింగ్ లైసెన్సు మీతో పాటు తీసుకొని భీమిలీ తోటవీధి కళ్యాణమండపమునకు తేది.08.04.2025 అనగా మంగళవారం ఉదయం 9.00 గం..లకు ఇంటర్వ్యూలకు హాజరు కావలసినదిగా జోన్-1 భీమిలీ, జోనల్ కమీషనర్ శ్రీమతి. పి ప్రేమ ప్రసన్న వాణీ గారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఓఎస్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర -అనందపురం: మండలం గంభీరం పంచాయితీకి చెందిన ఓఎస్జి ఫౌండేషన్ సభ్యుడు చెల్ల.రామిరెడ్డి 32వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన స్నేహితులు సుమారు 1000 మంది పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.సాయంత్రం భరోసా లిటిల్ హాట్స్ లో ఉంటున్న అనాధ పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు.అనంతరం వారికీ స్నాక్స్ తో పాటు కేకును పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఓఎస్జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివదలై,జనసేన బీటీడీ శ్రీకాంత్,రమేష్,ప్రేమ్చంద్, భవాని, శివ పాల్గొన్నారు.

ఏ సీ ఏ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా సుజయ్ కృష్ణ రంగారావు ఎన్నిక

విశాలాంధ్ర-పీఎం పాలెం : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గవర్నమెంట్ కౌన్సిల్ చైర్మన్ గా సుజయ్ కృష్ణ రంగారావు ఎన్నికయ్యారు. సోమ వారం జరిగిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో మాజీ మంత్రి , ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. త్వరలో జరగనున్న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్-2025. నిర్వహణ బాధ్యతలను చైర్మన్ హెూదాలో సుజయ్ కృష్ణ రంగారావు చేపట్టనున్నారు. 2025 ఆంధ్రా ప్రీమియర్ లీగ్ చైర్మన్ గా ఎన్నికైన సుజయ్ కృష్ణ రంగారావు కి అన్ని క్రికెట్ సంఘాలు అభిమానులు అభినందనలు తెలియజేశారు. త్వరలో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ నిర్వహణ పై గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , ఛైర్మెన్ సుజయ్ కృష్ణ రంగారావు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ తేదీ ఖరారు ఫ్రాంచైజ్ లు అంశాలు చర్చకు రానున్నాయి. 2025 ఆంధ్రా ప్రీమియర్ లీగ్ చైర్మన్ గా ఎన్నుకునందుకు గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులకు , ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యదర్శి సానా సతీష్ బాబు , అపెక్స్ మెంబెర్స్ అందరూ రంగారావు కి కృతజ్ఞతలు తెలిపారు.

మండల ఏఈ గా అప్పలనాయుడు

విశాలాంధ్ర-ఆనందపురం : ఆనందపురం మండలం ఎలక్ట్రికల్ ఏఈగా మండల .అప్పల నాయుడు బాధ్యతలు చేపట్టారు. మొదటగా శ్రీకాకుళం జిల్లాలో మూడున్నర సంవత్సరాల పైగా పనిచేసి, ఇదివరకు పీఎం పాలెం లో రెండు సంవత్సరాలు విధులు నిర్వహించి ఇటీవల బదిలీలో భాగంగా ఆనందపురం మండలానికి నియమితులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ 24 గంటలు విద్యుత్ సరఫరా నిరంతరం అందించేందుకుకృషి చేస్తానని మండల పరిధిలో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా తెలపాలని అందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఏ ఈ సురేష్ కుమార్, జి .మాడుగుల వడ్డాది బదిలీపై వెళ్ళారు.

బడి ఈడి పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు



విశాలాంధ్ర -ఆనందపురం: ఆనందపురం మండలంలోని బోని గ్రామపంచాయతీలో ఇతర స్టేట్ నుంచి వచ్చి ఇటుక బట్టి లో పనిచేసిన బడి ఈడు పిల్లలకు సోమవారం మధ్యాహ్నం అక్షయ పాత్ర సహాయంతో బడి ఈడి పిల్లలకు డబ్బై మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల నుండి ఇటుక బట్టి లలో పనిచేయడానికి వచ్చిన కుటుంబాల్లో బడి ఈడు పిల్లలను గుర్తించి వారికి అంగన్వాడి టీచర్ల సహాయంతో విద్య నేర్పించి ఏప్రిల్ 23 వరకు మధ్యాహ్నం పూట ఉచితంగా భోజనం ఏర్పాటు చేయనున్నట్లు ఎంఈవో-1 కే. గంగరాజు, ఎంఈఓ2 వి జోగేంద్రనాథ్ తెలిపారు.బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా డ్రాప్ అవుట్ లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బట్టి పిల్లలకు అక్షయపాత్ర భోజనాలు అందించదాన్ని అభినందించారు.

బంటుపల్లి గ్రామపంచాయతీలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలం బంటువల్లి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆదివారం సీతారాముల కళ్యాణం ను ఘనంగా నిర్వహించి, సుమారు 5 వేలు మంది భక్తులకు ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఇక్కడ మూడు రోజులపాటు శ్రీరామనవమి మహెూత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయి. ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు మీసాల.వెంకటరావు చొరవతో ఆలయాన్ని నిర్మించినట్లు గ్రామ ప్రజలు చెప్తుంటారు. అలాగే ఆలయం వద్ద ఏర్పాటుచేసిన తీర్థం కు సదూరు ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చి, స్వామివారి ని దర్శనం చేసుకుంటారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూ సంబంధిత ఫిర్యాదులపై నిశిత పరిశీలన

వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్, ఎంసీ విశ్వనాధన్

విశాలాంధ్ర-విశాఖ : వీఎంఆర్డీఏ ప్రజాదర్బార్ కి ఎక్కువగా భూ సంబంధిత ఫిర్యాదులు వస్తున్నాయని, వాటి పరిష్కారంలో నిశిత పరిశీలన అవసరమని, న్యాయ బద్ధంగా ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని చైర్పర్సన్ ఎంవి ప్రణవ్గోపాల్, మెట్రోపాలిటిన్ కమిషనర్ కేఎస్ విశ్వనాధన్ లు అధికారులను ఆదేశించారు. వీఎంఆర్డీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతుల్ని సాధ్యమై నంత వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. ఒకసారి వినతిఇచ్చిన వారు పదేపదే కార్యాలయం చుట్టూ తిరగకూడదన్నారు. వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చాలా కాలం నాటి భూసేకరణకు చెందిన ఫిర్యాదులు ప్రస్తుతం వస్తున్నాయని, వాటికి సంబంధించి అన్ని అంశాలను లోతుగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. న్యాయపరమైన వాటిని మినహా మిగిలిన ఫిర్యాదులు, వినతులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ కి పరిపాలన విభాగం -8, ప్లానింగ్ -10 , ఎస్టేట్ - 3, గణాంక - 1 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె. రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనంద పురం మండలంలో కార్పొ రేషన్ రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలో సోమవారం 450 దరఖాస్తులు, 4 న జరిగిన ఇంటర్వ్యూలో 203 మొత్తంగా 653 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు ఎంపీడీఓ డాక్టర్ వి. జానకి తెలిపారు. 848 మంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోగా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ వి జానకి పిఓపిఆర్డి సత్యనారాయణ ఏపీజీవీబీ (సొంట్యం, వేములవలస), బ్యాంక్ ఆఫ్ బరోడా (వేములవలస), బ్యాంక్ ఆఫ్ ఇండియా (గిడిజాల), ఇండియన్ బ్యాంక్ (గంభీరం), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సొంట్యం, వెల్లంకి), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆనందపురం) బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి రుణాల కొరకు లబ్ధిదారులు సర్టిఫికెట్లతో హాజరుకండి

3వ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలోని స్వయం ఉపాధి కొరకు రుణాలు పొందేందుకు ధ్రువపత్రాలతో లబ్దిదారులు నేడు అనగా ఏప్రిల్ 8, మంగళవారం హాజరు కాగలరని జోన్- 3 జోనల్ కమిషనర్ శివప్రసాద్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 2024 - 2025 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి బిసి, కాపు, బ్రాహ్మణ, క్షత్రియ, రెడ్డి, వైశ్య మరియు ఈబీసీ కార్పొరేషన్ల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల క్రింద వివిధ రకముల యూనిట్లను బ్యాంకు రుణములు మరియు సబ్సిడీ ద్వారా మంజూరు చేయు నిమిత్తం జోన్ - 3 ఆసీల్ మెట్ట జీవీఎంసీ పరిధిలో గల 14 వార్డుల నుంచి 2184 మంది లబ్దిదారులు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయు నిమిత్తం ముఖాముఖి సమావేశం నేడు అనగా ఏప్రిల్ 8 మంగళవారం ఉదయం 10 గంటల నుండి జోన్ - 3 ఆసీలుమెట్ట సమావేశ మందిరంలో సంబంధిత బ్యాంకు మేనేజర్స్ మరియు జోనల్ కమిషనర్, బీసి కార్పొరేషన్ అధికారుల సమక్షంలో లబ్దిదారుల ధరఖాస్తులు పరిశీలన మరియు లబ్దిదారుల ఎంపిక చేయబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. కావున స్వయం ఉపాధి కింద రుణముల కొరకు దరఖాస్తు పెట్టుకునే లబ్దిదారులు మూడు సెట్ల దరఖాస్తులు అనగా ఆన్లైన్లో పెట్టుకున్న దరఖాస్తు మరియు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ జెరాక్స్, ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్, వాహనాల గురించి పెట్టుకున్న వారు డ్రైవింగ్ లైసెన్స్ జిరాక్స్, మూడు సెట్స్ మరియు ఒరిజినల్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ మరియు యూనిట్ ఫోటో తీసుకొని జోన్ -3, జోనల్ కార్యాలయం ఆసీలమెట్టలో నేడు అనగా ఏప్రిల్ 8 మంగళవారం ఉదయం 10 గంటలకు లబ్దిదారులందరు హాజరు కావలసిందిగా జోనల్ కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

సుజాతనగర్ లో ఘనంగా బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు, సుజాతనగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం (చినముషిడివాడ మండలం) బిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నేత,జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని పార్టీ జెండా ఎగరవేసి వందనం సమర్పించారు, ప్రధాని మోడీ నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు 2014 నుంచి నేటి వరకు దేశ ప్రగతి పదంలో నిలుపుటకు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి బూత్ సభ్యులు,శక్తి కేంద్రాల సభ్యులు, కార్యకర్తలు,బిజెపి అనకాపల్లి జిల్లా సెక్రెటరీ పురిజాల బాలసుబ్రమణ్యం, విశాఖ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్,పెందుర్తి నియోజకవర్గం యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఏ.శ్రీకాంత్,బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కాళ్ళ జగన్మోహన్,కంచిబోయిన వెంకట సంతోష్,బొబ్బర నాగరాజు,కొప్పు గంగరాజు,రాపర్తి దుర్గాప్రసాద్, భాస్కర్, సుంకర విజయ శేఖర్,వడ్డాది విద్యాసాగర్, భాస్కర్, చిరంజీవి, గోవిందరావు,పిడివి ప్రసాద్,ప్రభాకర్,ౕ ఐవిఆర్ లక్ష్మి, మాధవి,భవాని, లావణ్య,మణి,నాయుడు,స్కేటింగ్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

23న 5వ జోన్ పరిధిలో బహిరంగ వేలం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఏప్రిల్ 23, బుధవారం ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 23.04.2025, (బుధవారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 6, 8,13, 22, 23, 24, 47, 48, 52, 54, 55, 56, 57, 58, ప్రకాష్ షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణం నెంబర్ 6, సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 14, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1 , 2 , 3 షాప్ లకు మరియు వార్డు నెం 51లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్స్ (హాకర్ మండలం), అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబోతో తమ స్మార్ట్ లాండ్రీ విస్తరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం: తమ బెస్పోక్ ఏఐ లాండ్రీ ఉపకరణాల శ్రేణి బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబో కు ఆల్ ఇన్ వన్ వాషర్ ఎలక్ట్రిక్ డ్రైయర్ను జోడించినట్లు సామ్సంగ్ ఎలక్ట్రానిక్స్ ఈరోజు ప్రకటించింది. ఏడు అంగుళాల ఏఐ హెూమ్ టచ్స్క్రీన్తో కూడిన ఈ మిశ్రమ యూనిట్ వాషింగ్ మరియు డ్రైయింగ్ మధ్య లాండ్రీని బదిలీ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తుంది. "సామ్సంగ్ వద్ద, జీవితాన్ని సులభతరం చేసే, మరింత సమర్థవంతమైన స్థిరమైన స్మార్ట్ హెూమ్ సొల్యూషన్లను సృష్టించడం మా లక్ష్యం. అదే అదే సమయంలో పనితీరు, శైలి రెండింటిలోనూ ఇంటి ప్రాంగణాన్ని తదుపరి స్థాయికి తీసుకుని వెళ్లాలనుకుంటున్నాం" అని సామ్సంగ్ ఎలక్ట్రానిక్స్లో డిజిటల్ ఉపకరణాల వ్యాపారం కోసం ఈవిపి మరియు ఆర్ & డి హెడ్ జియోంగ్ సీయుంగ్ మూన్ అన్నారు.

సూపర్ ఆర్ఓఐ ఫ్యాన్లను విడుదల చేసిన పాలీక్యాబ్ ఇండియా

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఎలక్ట్రికల్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న పాలీక్యాబ్ ఇండియా, దాని సూపర్ ఆర్ఓఐ శ్రేణిని విడుదల చేయటం ద్వారా ఫ్యాన్ కేటగిరీలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఫ్యాన్ల కేటగిరీ కోసం పెట్టిన పెట్టుబడిపై రాబడి (ఆర్ఓఐ)ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుందని పాలీక్యాబ్ ఇండియా బిజినెస్ ఆఫీసర్ ఇష్విందర్ ఖురానా తెలిపారు. పాలీక్యాబ్ యొక్క సూపర్ ఆర్ఓఐ ఫ్యాన్ల శ్రేణి, బిఎల్డిసి సాంకేతికతను కలిగి వున్నాయని చెప్పారు. అవి మీకు 50 శాతం శక్తి, విద్యుత్ను ఆదా చేయడంలో సహాయపడటమే కాకుండా, ఎంపిక చేసిన బిఎల్డిసి మోడల్లు 25 శాతం అధిక గాలిని కూడా అందిస్తాయన్నారు. దీనిలోని రివర్స్ రొటేషన్ శీతాకాలంలో కూడా సౌకర్యవంతంగా ఉండటానికి సహాయ పడుతుందన్నారు. 100 శాతం కాపర్ వైండింగ్ మోటరుతో నిర్మించబడిన ఈ ఫ్యాన్లు మన్నిక , విశ్వసనీయతను హామీ ఇస్తాయన్నారు. వీటికి నాలుగు సంవత్సరాల వారంటీ మద్దతు ఉందని, పాలీక్యాబ్ ఫ్యాన్లు 30 కంటే ఎక్కువ రంగులలో అందుబాటులో ఉన్నాయనీ చెప్పారు.

'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025' నివేదిక విడుదల చేసిన అపోలో హాస్పిటల్స్

విశాలాంధ్ర-విశాఖపట్నం: అపోలో హాస్పిటల్స్ నేడు తమ 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025 (హెచ్ఓఎన్ -2025)' నివేదికను 'లక్షణాల కోసం వేచి చూడకండి - నివారణ ఆరోగ్యంను మీ ప్రాధాన్యతగా మలుచుకోండి' అనే స్పష్టమైన సందేశంతో విడుదల చేసింది. భారతదేశంలో అపోలో హాస్పిటల్స్ వ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా వ్యక్తుల ఆరోగ్య పరీక్షల ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక వెల్లడించే దాని ప్రకారం లక్షలాది మంది ఎలాంటి లక్షణాలు కనిపించనప్పటికీ దీర్ఘకాలిక అనారోగ్య స్థితిని కలిగి ఉంటున్నారని అపోలో హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునీతా రెడ్డి తెలిపారు. ఎలాంటి లక్షణాలు లేకున్నప్పటికీ 26 శాతం మంది హైపర్టెన్షన్ కలిగి ఉంటే, 23 శాతం మంది మధుమేహం కలిగి ఉన్నారన్నారు. నివారణ ఆరోగ్య పరీక్షలు అసాధారణంగా పెరుగుతున్నట్లుగా అపోలో హాస్పిటల్స్ నమోదు చేసిందన్నారు. 2019లో పది లక్షలుగా ఉన్న ఈ పరీక్షలు 2024కు వచ్చేసరికి 25లక్షలకు చేరుకున్నాయి. కేవలం ఐదు సంవత్సరాలలో 150 శాతం వృద్ధి నమోదు చేసిందన్నారు. ప్రజలలో అవగాహన పెరుగుతుండటాన్ని ఇది సూచించడమే కాదనీ, నివారణ ఆరోగ్య సంరక్షణ కోసం చురుకైన చర్యలు తీసుకుంటుండటమూ ప్రతిబింబిస్తుందన్నారు.

బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబోతో తమ స్మార్ట్ లాండ్రీ విస్తరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం: తమ బెస్పోక్ ఏఐ లాండ్రీ ఉపకరణాల శ్రేణి బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబో కు ఆల్ ఇన్ వన్ వాషర్ ఎలక్ట్రిక్ డ్రైయర్ను జోడించినట్లు సామ్సంగ్ ఎలక్ట్రానిక్స్ ఈరోజు ప్రకటించింది. ఏడు అంగుళాల ఏఐ హెూమ్ టచ్స్క్రీన్తో కూడిన ఈ మిశ్రమ యూనిట్ వాషింగ్ మరియు డ్రైయింగ్ మధ్య లాండ్రీని బదిలీ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తుంది. "సామ్సంగ్ వద్ద , జీవితాన్ని సులభతరం చేసే, మరింత సమర్థవంతమైన స్థిరమైన స్మార్ట్ హెూమ్ సొల్యూషన్లను సృష్టించడం మా లక్ష్యం. అదే అదే సమయంలో పనితీరు , శైలి రెండింటిలోనూ ఇంటి ప్రాంగణాన్ని తదుపరి స్థాయికి తీసుకుని వెళ్లాలనుకుంటున్నాం " అని సామ్సంగ్ ఎలక్ట్రానిక్స్లో డిజిటల్ ఉపకరణాల వ్యాపారం కోసం ఈవిపి మరియు ఆర్ %ఒ% డి హెడ్ జియోంగ్ సీయుంగ్ మూన్ అన్నారు.

అధునాతన ఫీచర్ లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్

విశాలాంధ్ర-విశాఖపట్నం: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈరోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్లో భద్రత, సౌకర్యం సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్గ్రేడ్లను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీ గా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే 1 లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది దాని వినూత్న సాంకేతికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అనుభవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉంది. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ లో ఇప్పుడు ప్రధానంగా మెరుగైన భద్రత ఫీచర్లు జోడించబడ్డాయి. ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తూ 6 ఎయిర్బ్యాగ్లు ఇప్పుడు అన్ని వేరియంట్లలో ప్రామాణికంగా ఉన్నాయి. అలాగే ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్కు ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ జోడించబడింది. సౌకర్యం కోసం 8-వే అడ్జస్టబుల్ పవర్ డ్రైవర్ సీట్, యాంబియంట్ లైటింగ్, క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత పర్యవేక్షణను నిర్ధారిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ డిస్ప్లే జోడించబడిందని అర్బన్ క్రూయిజర్ హైరైడర్ పరిచయం గురించి సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా అన్నారు.

మన విద్యార్థులకు చేయూతనివ్వండి

కెనడాలోని వాణిజ్య, ఉద్యోగ సంస్థల తెలుగు సి.ఇ.వో లకు యార్లగడ్డ విజ్ఞప్తి



విశాలాంధ్ర-విశాఖపట్నం: గత సంవత్సర కాలంగా ముఖ్యంగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన పిమ్మట అమెరికా-కెనడా, కెనడా-భారత సంబంధాల కారణంగా ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల వలన కెనడాలోని తెలుగు విద్యార్థులు ఉపకార వేతనాలు, ఉద్యోగాల విషయంలో ఎదుర్కొంటున్న విషమ పరిస్థితుల నుండి బయటపడటానికి తగిన చేయూతనివ్వాలని కెనడాలోని వివిధ సంస్థల తెలుగు సీ.ఇ.వో లకు విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ పూర్వసభ్యుడు, పద్మభూషణ్ సత్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు సాయంత్రం టొరంటో నగరంలోని బంజారా ఇండియా రెస్టారెంట్ లో పలువురు తెలుగు సీ.ఇ.వో లతో సమావేశం అయ్యారు. ఇక్కడ ఉన్న తెలుగు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని, అందుచేత కెనడాలోని తెలుగు సంఘాలతో చర్చించి, మన విద్యార్థులకు ఉపకార వేతనాలు, పార్ట్ టైం ఉద్యోగాలు, అర్హతలున్న వారికి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని యార్లగడ్డ వారిని కోరారు. ఆ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులందరూ తామంతా అదే పనిలో ఉన్నామని చెప్పారు. గతంలో చదువు కోసం వచ్చిన తెలుగు వారిలో 80 శాతం వర్క్ పర్మిట్లు, తరువాత ఉద్యోగాలు పొందే వారిని ప్రస్తుతం అది 20 శాతంకు పడిపోయిందని వారు చెప్పారు. చాలామంది ఇక్కడ ఉండాలో, తిరిగి వెళ్ళాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని, వారికి వీలైనంత సహాయం చేస్తామని ఆ సంస్థల ప్రతినిధులు చెప్పారు. ఆచార్య యార్లగడ్డ గతంలో కెనడాలో భారత సాంస్కృతిక రాయబారిగా పనిచేసిన సందర్భంగా ఈ సంస్థల ప్రతినిధులతో ఏర్పడిన పరిచయాల కారణంగా ఈ చర్చలు సానుకూలంగా సాగాయి. ఈ సందర్భంగా ఆచార్య యార్లగడ్డ "నమస్తే కెనడా" పత్రిక యజమాని, ప్రముఖ హిందీ సాహితీవేత్త శ్రీ శరణ్ ఘయ్ ను, తెలుగు ఖతులను (ఫాంట్ లను) తయారుచేసిన వారిలో తొలి విదేశాంధ్రులు, రచయిత శ్రీకృష్ణ దేశికాచార్యులను విశ్వ హిందీ పరిషత్ తరపున సత్కరించారు. ఈరోజు ఉదయం విండ్ సర్ నగరంలో కెనడాలోని అతిపెద్ద టాక్స్ కన్సల్టెంట్ సంస్థ అయిన 'లిబర్టీ టాక్స్' కు 8 కెనడా నగరాలలో కార్యాలయాలు కలిగిన తెలుగు ప్రముఖులు సూర్య బెజవాడ, విశాల్ బెజవాడ తో కూడా సమావేశమై ఆ నగరాలలో తెలుగు విద్యార్థులకు సహాయం అందించమని కోరారు. ఈ సమావేశాలను బంజారా ఇండియా రెస్టారెంట్ అధిపతి వీరెళ్ళ రాజేష్, మారియట్ హెూటల్స్ లో ప్రముఖ బాధ్యత వహిస్తున్న పొతకమూరి భానుకుమార్ ఏర్పాటు చేశారు.

సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర



విశాలాంధ్ర-తగరపువలస : సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా జీవీఎంసీ జోనల్ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ భారీ నిరసన ధర్నాకార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ గంగారావు మాట్లాడుతూ జీవీఎంసీ జోన్ భీమిలి జోన్ పరిధిలో 1 2 వార్డుల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని! ముఖ్యంగా ఒకటి రెండు వార్డుల మధ్యల జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న బాలాజీ నగర్ ఈతపేటలో సెల్ టవర్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వెంటనే ప్రయత్నాలు విరమించి నిర్మాణానికి ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయాలని అక్కడ సెల్ టవర్ నిర్మాణం అయితే నివాస్ ప్రాంతాలైన చుట్టూ ఉన్న ప్రజలకి అనేక అనారోగ్యాలు వస్తాయని ముఖ్యంగా రేడియేషన్ కిడ్నీ ఫెయిల్యూర్స్ మతిభ్రమించడం లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాబట్టి టవర్ పర్మిషన్ రద్దు చేయాలని, ప్రజలు అనుమతి లేనిదే టవర్ నిర్మాణం ఎలా చేపడతారు డాక్టర్ గంగారావు అధికారులని నిలదీశారు. సిపిఎం పార్టీ భీమిలి జోన్ కార్యదర్శి మూర్తి మాట్లాడుతూ బాలాజీ నగర్ లో వాటర్ ప్రాబ్లం ఉందని దార చిన్నగా వస్తుందని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని బాలాజీ నగర్ ఏతపేటలో టవర్ నిర్మాణం వెంటనే ఆపాలి పర్మిషన్ రద్దు చేయాలి జగనన్న ఇంటికి 35000 కట్టిన వారందరికీ వెంటనే ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలి కొండపేట పంప్ హౌస్ దగ్గర కొండవాలు ప్రాంతంలో రోడ్డు నిర్మాణం లోచేపట్టాలి,బాలాజీ నగర్ లో మంచినీరు చిన్నదారుని పెద్దదార చేయాలి తగరపువలస ప్రైవేట్ మార్కెట్ దగ్గర డివైడర్ ఎత్తు తగ్గించాలి, బాలాజీ నగర్ లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్ అప్పలనాయుడ రవ్వ నర్సింగరావు పంపాను సూర్యనారాయణ రీస్ నర్సింగరావు రీస్ చిన్నారావు నేరల శ్రీను మహిళలు కార్మికులు బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.